క్లుప్తంగా

రశీదులు ఇవ్వకుంటే చర్యలు



ఫిరంగిపురం: విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రశీదులు ఇవ్వకుంటే చర్యలు తప్పవని ఏఓ వాసంతి పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు వేములూరిపాడులో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సోమవారం తనిఖీ చేశారు. దుకాణాలలోని స్టాకును రిజిస్టర్‌తో సరిపోల్చుకున్నారు. పురుగు మందుల స్టాకును కూడా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణంలో ఉన్న స్టాక్‌ను తప్పనిసరిగా బ్లాక్ బోర్డుపై కచ్చితంగా ప్రదర్శించాలని చెప్పారు. సరిఅయిన పత్రాలు లేని రూ.50 వేల విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపివేశారు. ఆమె వెంట విస్తరణాధికారి సుభాని, బి.హకీం పాల్గొన్నారు.

హెల్త్ వెల్‌నెస్ సెంటర్లకు సామగ్రి అందజేత

ఫిరంగిపురం: మండలంలోని 12 గ్రామాల్లోని హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లకు అవసరమైన సామగ్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి తెచ్చిన సిబ్బంది సోమవారం అందజేశారు. అమీనాబాద్, వేములూరిపాడు , ఫిరంగిపురం-1,2,3, బేతపూడి, గుండాలపాడు, మేరికపూడి, పొనుగుపాడు, రేపూడి, తక్కెళ్లపాడు, 113 తాళ్లూరు. వేమవరం, యర్రగుంట్లపాడు గ్రామాలకు లారీలో తీసుకొచ్చిన ర్యాక్‌లు, బల్లలు, మందులు ఉంచే షెల్ఫ్‌లు అందజేశారు.

స్వాతంత్ర్య వేడుకలకు 'నిర్మల' విద్యార్థులకు ఆహ్వానం



మంగళగిరి: నగర పరిధిలోని ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు అరుదైన ఘనత సాధించారు. సోమవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెట్ సిస్టర్ నిర్మల జ్యోతి వివరాలను వెల్లడించారు. దేశరాజధాని న్యూఢిల్లీలో ఈ ఏడాది ఆగష్టు 15వ తేదీన నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు బీ ఫార్మసీ విద్యార్థిని బొర్రా దివ్యశ్రీ, ఫార్మ డీ విద్యార్థిని ఎస్.రేవంత్ సాయికి ఆహ్వానం అందినట్లు చెప్పారు. ఎన్‌సీసీ, మన దేశం- మన మట్టి కార్యక్రమంలో ప్రతిభ చూపడంతో అవకాశం లభించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ బి.పాములరెడ్డి, జాతీయ ప్రోగ్రామ్ ఆఫీసర్ రేఖా నరేష్, కో ఆర్డినేటర్ ఆర్.నరసింహనాయక్ అభినందించారు.

యువకుడిపై కేసు నమోదు

గుంటూరు ఈస్ట్: ఓ యువకుడు బాలికను వెంటబడి వేధిస్తున్న ఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. రొంపిచర్ల మండలానికి చెందిన మహేష్ బాబు, గుంటూరు నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ బాలికను తరచు వెంబడి వేధిస్తున్నాడు. బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు తెనాలిలో జగన్నాథ రథయాత్ర



తెనాలి: పట్టణంలో శ్రీజగన్నాథస్వామి రథయాత్ర మంగళవారం జరుగుతుందని ఇస్కాన్ టెంపుల్ తెనాలి ప్రతినిధి సింహగౌరదాస్ తెలియజేశారు. స్థానిక నాజరుపేటలోని ఇస్కాన్ టెంపుల్‌లో సహాయకులతో రథయాత్ర ఆహ్వానపత్రికను సోమవారం ఆవిష్కరించారు. వివరాలను వెల్లడించారు. జగన్నాథపురిలో జరుగుతున్న రథయాత్ర మన తెనాలి నగరంలోనూ ఏటా జరుగుతోందని గుర్తుచేశారు. ఆరోజున స్వామివారు వీధిలోకి వచ్చి మనందరి కోసం దర్శనం ఇవ్వబోతున్నారని చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు స్థానిక శివాజీచౌక్‌లో యాత్ర ప్రారంభమవుతుందని, అక్కడ నుండి గాంధీ చౌక్ మీదుగా రజకచెరువు, గంగానమ్మపేట, మెయిన్ రోడ్ నుంచి గాంధీ చౌక్, బోస్‌రోడ్డులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు కొనసాగుతుందని వివరించారు. అనంతరం వాసవీ అమ్మవారి ఆలయంలో స్వామి సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. శాస్త్ర ప్రకారం ఎవరైనా రథంపై ఊరేగుతున్న జగన్నాథ్ స్వామిని దర్శించుకుంటే వాళ్లకు మంచి జరుగుతుందన్నారు. యాత్ర ఆద్యంతం హరినామ సంకీర్తన, వీధుల్లో ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు. భారతీయ భక్తులే కాకుండా విదేశాలనుంచి కూడా వచ్చి మన తెనాలి నగర వీధిలో హరినామ సంకీర్తన చేస్తారని తెలియజేశారు. జానపద డప్పు వాయిద్యాలతో చాలా ఆకర్షణీయంగా ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామి దివ్యదర్శనాన్ని పొంది, రథం లాగి, ప్రసాదం స్వీకరించాలని కోరారు.

మహానేత వైఎస్సార్ చిరస్మరణీయుడు

- వాడవాడలా జయంతి వేడుకలు
- హాజరైన ఎమ్మెల్సీ మురుగుడు, గంజి చిరంజీవి



వైఎస్సార్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు



దుగ్గిరాలలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి తదితరులు

మంగళగిరి: ప్రజలకు సంక్షేమపథకాలు అందించడంతో దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పార్టీ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి, మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి హాజరై నగర పరిధిలో పలుచోట్ల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ అందించి బడుగు బలహీన వర్గాలకు విద్య వైద్యాన్ని అందించిన ఘనత డాక్టర్ వైఎసార్‌దేనన్నారు. వ్యవసాయాని దండగ అని చెప్పిన నేతలకు వ్యవసాయం పండుగ అనేలా చేసేలా వ్యవసాయ రంగానికి ఊపిరూదీలిన నాయకలు డాక్టర్ వైఎస్సార్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఈపూరి ఆదాం, మల్లవరపు సుధారాణి, గుంటి రాజ్యలక్ష్మి, బేతపూడి నరసయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరులో...

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆత్మకూరు, చినకాకాని, నిడమర్రు, నూతక్కి పెదవడ్లపూడి,"కాజలతో పాటు మార్కెట్ యార్డు కార్యాలయాల్లో అనేక ఏరియాలలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆత్మకూరులో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, నాయకులు బియ్యం శ్రీను, సాలి ప్రశాంత్, కురగంటి ఆదామ్, రాజేష్, వడ్డే వినయ్ స్థానిక నాయకులు మానెం నాగేశ్వరరావు, బళ్ల పున్నయ్య, జాలాది ప్రేమ్‌చంద్, గంగిశెట్టి పాములు, బోలా సాంబశివరావు, తురకా ఏసుబాబు, రామనాథం చైతన్య, మల్లంపల్లి రాజేష్, పులివర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రత్నాలచెరువులో..

జిల్లా మహిళా ఎగ్జిక్యూటివ్ నాయకురాలు మల్లవరపు సుధారాణి ఆధ్వర్యంలో వైఎసార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బట్టు రవి, బియ్యం శ్రీను, రామనాథ రామాంజనేయులు, నక్కా నాగరాజు తదితరులు



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు

పాల్గొన్నారు. టిడ్కో నివాసాలలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

వాడవాడలా డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు

తాడేపల్లిరూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ తాడేపల్లి కార్యాలయంలో పట్టణ, రూరల్ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, అమరా నాగయ్య ఆధ్వర్యంలో దివంగత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడేపల్లి అంజిరెడ్డి భవన్‌లో వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి అన్నసంతర్పణ చేపట్టారు. ముగ్గ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి ఎస్సీ సెల్ నాయకులు ముదిగొండ ప్రకాష్, ఎలీషా ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, నియోజకవర్గ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, మాజీ వైస్ కౌన్సిలర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎండి గోరే, దర్శి విజయశ్రీ, సింకా గంగాధర్, యస్‌టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా పండు పాల్గొన్నారు.

పెనుమాకలో.....

పెనుమాకలోని కొత్తూరు, వైఎస్సార్ సెంటర్‌లతో పాటు పలు ప్రాంతాల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. పార్టీ గ్రామ కన్వీనర్ దామేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు బొక్క ప్రసన్న(నాని), పులి భుజంగరావు, బషీర్, ప్రభాకర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

ఉండవల్లిలో....

ఉండవల్లిలోని పలు ప్రాంతాల్లో పార్టీ గ్రామ కన్వీనర్ దంటు గోవర్ధన్ రెడ్డి, బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి, పట్టణ, రూరల్ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, అమరా నాగయ్య, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్ రాజు, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి అనిల్, కె.భాగ్యరాజు, నక్కబాబు, కె.జోజిబాబు, వనమా సుబ్బారావు, పి.లక్ష్మి, పి.శేఖర్ పాల్గొన్నారు.

కుంచనపల్లిలో.....

కుంచనపల్లి, ప్రాతూరు రోడ్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ కన్వీనర్ మిరియాల రాంబాబు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. పార్టీ నాయకులు అమరా నాగయ్య, పాటిబండ్ల కృష్ణమూర్తి, నూతక్కి శ్రీనివాసరావు, సాంబిరెడ్డి, తిరుమలరెడ్డి, గద్దం తాతయ్య పాల్గొన్నారు.

ఇప్పటంలో....

ఇప్పటంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ మున్నంగి వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో పలు చోట్ల వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య, నూతక్కి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు లచ్చి తులసీదాసు, రైతు విభాగం నాయకులు మోదుగుల బ్రహ్మారెడ్డి, వీరంకి ప్రవీణ్, రాజేశ్వరరావు, సాంబయ్య, మొగ్గ, మణికంఠ, వాకా గోపి తదితరులు పాల్గొన్నారు. వడ్డేశ్వరంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని బీసీ సెల్ రాష్ట్ర నాయకులు, వడ్డేశ్వరం పార్టీ అధ్యక్షులు గొడవర్తి శ్రీను ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కత్తిక రాఘవరావు, షేక్ మీరాషా, చంద్రరావు, రాము, కరుణకర్, రవి తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, కొలనుకొండ, మెల్లెంపూడి తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలను అంగరంగ నిర్వహించారు.



ముగ్గురోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

దుగ్గిరాలలో...

దుగ్గిరాలలో ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంచికలపూడి, గొడవర్రు, కంఠంరాజు కొండూరు, చిలువూరు, చింతలపూడి, పెనుమూలి, పెదపాలెం, పెదకొండూరు, శృంగారపురం, పెరికలపూడి, రేవేంద్రపాడు, తదితర గ్రామాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ సంతోషరూపవాణి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్ రజనీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజి, నాగరాజు, సర్పంచులు బాణావత్ ఖుషీబాయ్, ఇత్తడి రమేష్, దాసరి సుందరమ్మ, పలుకూరి మేరమ్మ, షేక్ అజీజున్, శ్రీనివాసరెడ్డి, గంపల గంగాధర్, నాయకులు ధనుంజయ్, గోపి, జమ్ముల లోకేష్, కాంతారావు, వెంకటరావు, బాజీ, కోటి, పాల్గొన్నారు.



ఇప్పటంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఘనంగా వైఎస్సార్ జయంతి

మేడికొండూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు వ్యక్తులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పతకాలు ప్రవేశ పెట్టిన ఘనత రాజశేఖరరెడ్డిదేనని కొనియాడారు. చిన్నారుల గుండె ఆపరేషన్లు దగ్గర నుంచి ఆరోగ్యశ్రీ, రుణమాఫీ లాంటి పథకాలు ప్రవేశ పెట్టి ప్రజల మన్ననలు చూరగొన్న మహనీయుడుగా పేర్కొన్నారు. మేడికొండూరు, జంగంగుట్లపాలెం, పేరేచర్ల, సిరిపురంతో పాటు పలు గ్రామాల్లో రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, షేక్ బాజీ, పాములపాటి జయరావు, కల్లీ సాంబిరెడ్డి, రాజేంద్రప్రసాద్, జానీబాషా, చంటిబాజి, జవహర్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

మేడికొండూరు: మండల కేంద్రమైన మేడికొండూరు సెంటర్‌లో డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కొరివి చెన్నయ్య, కొరివి కిషోర్, అజయ్ పాల్గొన్నారు.



తాడేపల్లి వైఎస్సార్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



జంగంగుట్లపాలెం వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న గ్రామస్తులు



వడ్డేశ్వరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్ సేవలు మరువలేం

ఫిరంగిపురం: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిరస్మరణీయుడని పార్టీ నాయకులు కొనియాడారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దివంగత నాయకుడు వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని క్రీస్తునగర్, శాంతిపేట, రేపూడి, అల్లంవారిపాలెం, 113తాళ్లూరు, శిరంగిపాలెం, తక్కెళ్లపాడు, మేరికపూడి, నుదురుపాడు, బేతపూడి, మునగపాడు, వేములూరిపాడు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పార్టీ నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కె.చిన్నప్పరెడ్డి. వైస్ ఎంపీపీ జి.చంద్రం, పాలపాటి



ఫిరంగిపురంలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు కత్తిరేణమ్మ, శివరామిరెడ్డి

రఘు, చిట్టా అంజిరెడ్డి, బి. అంజిరెడ్డి, షేక్ అబ్దుల్ గఫార్, బద్దూరి శ్రీనివాసరెడ్డి, చేవూరి రామమోహన్‌రెడ్డి, పామిశెట్టి జోసఫ్, టి.అంజిరెడ్డి, డి. మెల్కియా, హేమలతారెడ్డి, ఆర్.రంజిత్‌బాబు, పి.శ్రీనివాసరెడ్డి, పి.చిన్న, ఎస్.చిన్నప్ప, వి.బ్రహ్మయ్య, వై.శ్రీనివాసరెడ్డి, వై. అయ్యప్పరెడ్డి, టి.వెంకటస్వామి, దాచేపల్లి నరేంద్రకుమార్, సాల్మన్, ఇజ్రాయిల్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చిట్టా కృష్ణారెడ్డి. శంకరరెడ్డి, దినేష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జోజిరెడ్డి, రాయప్ప, అన్నంరాజు, కె.లింగారావు, బ్రహ్మారెడ్డి, వెంకటరామిరెడ్డి, ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.



క్రీస్తునగర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు

ప్రతి గుండెలో చిరస్మరణీయంగా..

తాడికొండ: దిగంవత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉంటారని వైఎస్సార్ సీపీ నాయకులు, విశ్రాంత ఇన్‌కంటాక్స్ కమిషనర్ మేకతోటి దయాసాగర్ అన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకొని గుంటూరులోని పార్టీ కార్యాలయంతో పాటు తాడికొండ, తుళ్లూరు మండలాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుంటూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో వైఎస్సార్ సీపీ నాయకులు, విశ్రాంత ఇన్‌కంటాక్స్ కమిషనర్ మేకతోటి దయాసాగర్ పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

- మండల కేంద్రమైన తాడికొండలో నిర్వహించిన వేడుకలలో మాజీ సొసైటీ చైర్మన్ వంగా పోలారెడ్డి, గ్రామ అధ్యక్షుడు షేక్ జుబేర్ ఆధ్వర్యంలో దిగంవత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- మండల కేంద్రమైన తుళ్లూరులోని తులసీ థియేటర్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి ఘనంగా పూలమాలలే వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బత్తుల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు నాయుడు నాగేశ్వరరావు, కాకర్ల నాగేశ్వరావు, మండల ఉపాధ్యక్షుడు కొయ్యగూర వినోద్, సోషల్ మీడియా కన్వీనర్ బనవోలు సుధీర్ బాబు, జేసీఎస్ మండల కన్వీనర్ బండి ప్రసాద్, జొన్నకూటి ప్రశాంత్, జానీ బాషా, బాషా, అమర్తలూరు కనకారావు, గద్దర్ చెన్నకేశవరావు, అచ్చయ్య, తోకల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



తాడికొండలో నివాళులర్పిస్తున్న మాజీ సొసైటీ చైర్మన్ పోలారెడ్డి, షేక్ జుబేర్ తదితరులు

సాంకేతిక లోపంతో నిలిచిన ఇసుక రవాణా



లింగాయపాలెం రీచ్ వద్ద ఉచిత ఇసుక కోసం బారులు తీరిన లారీలు



ఇసుక బుక్ చేసేందుకు వేచి చూస్తున్న గ్రామైక్య సంఘం మహిళలు, అధికారులు

తాడికొండ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం తొలిరోజు క్యూ ఆర్ కోడ్ ఆన్‌లైన్ పని చేయని కారణంగా ప్రారంభం ఆలస్యం కావడంతో కేవలం 8 వాహనాలకు గాను 128 టన్నుల ఇసుకను మాత్రమే వినియోగదారులకు అందించారు. తుళ్లూరు మండలం లింగాయపాలెం, తాళ్లాయపాలెం రీచ్‌ల వద్ద ఇసుక నిల్వలు ఉండగా ప్రభుత్వం ఉచిత ఇసుకను అక్కడి నుంచి వినియోగదారులకు అందించేందుకు ఏర్పాట్లు చేసింది. అయితే ఉదయం 5 గంటల నుంచే వినియోగదారులు వాహనాలతో కరకట్ట వెంబడి బారులు తీరినప్పటికీ ఆన్‌లైన్‌లో క్యూ ఆర్ కోడ్ స్కానర్ ద్వారా చెల్లింపులు జరపాల్సి ఉండటంతో సాంకేతిక లోపం కారణంగా ప్రారంభం కావడంలో తీవ్ర జాప్యం జరిగింది. సాయంత్రం 4 గంటల తరువాత క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ జరగడంతో 620 టన్నుల లారీలకు, 2 ట్రాక్టర్లకు మాత్రమే లోడింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే లోడింగ్‌కు అనుమతి ఉండటంతో అమ్మకాలు నిలుపుదల చేశారు. అయితే వే బిల్లు, క్యూ ఆర్ కోడ్ స్కానర్ అందుబాటులో ఉంచినప్పటికీ ఇసుకను తూకం వేసేందుకు వే బ్రిడ్జి అందుబాటులో లేని కారణంగా నిర్దిష్ట కొలతను నిర్ధారించి లోడింగ్ జరుగుతుంది. విధానంతో ఎంత ఇసుక లోడింగ్ జరుగుతుంది అనే దానిపై స్పష్టమైన తూకం తెలిసే పరిస్థితి లేనందున వే బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. తొలిరోజు ఉచిత ఇసుక విధానాన్ని తహసీల్దార్ సుదీర్ బాబు, ఎంపీడీఓ శివన్నారాయణ, సీఐ అనూరాధ, ఎస్ఈబీ సీఐ ప్రసన్న, ఏపీఎం చినవీరయ్య పరిశీలించారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆర్థికసాయం

తెనాలి: పట్టణ నందులపేటకు చెందిన మామిడాల సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె మనవరాళ్లు మామిడాల వెంకటశివ నీలిమ, శివనివేదిత, శివ నిషాంతిలు సోమవారం బ్రాహ్మణ సంఘ నాయకులు చేతులమీదుగా ఆర్థికంగా వెనుకబడిన ఇంజినీరింగ విద్యార్థులకు రూ.50 వేలు అందజేశారు. ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సాయం అందించారు. ఆర్థిక వెనుకబాటుతనంతో ఎవరూ చదువుకు దూరం కారాదనేది తమ బామ్మ ఆశయంలో భాగంగా తాము ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు సాయపడుతున్నట్టు శివనివేదిత తెలిపారు. సీతామహాలక్ష్మి చేసిన సూచన ప్రకారం ముగ్గురు మనవరాళ్లు ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడినట్టు బ్రాహ్మణ సంఘ నాయకులు వెల్లడించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత లక్కరాజు లక్ష్మణరావు మాట్లాడుతూ శివనివేదిత సోదరుల వితరణను అభినందించారు. వీరి స్ఫూర్తితో లాప్‌టాప్‌లు ఇచ్చేందుకు కొడవటికంటి కుమార్ ముందుకొచ్చారు. బ్రాహ్మణ సంఘ నాయకులు, పోతావఝల పురుషోత్తమ శర్మ, త్రిపురారిభట్ల దత్తాత్రేయ శాస్త్రి, పరాశరం వెంకట రాంగోపాల్, వడ్లమాని ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పెదకాకాని: అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన నంబూరు శివార్లలో సోమవారం చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలోని నంబూరు అడ్డరోడ్డు నుంచి గ్రామంలోనికి వెళ్లే మార్గంలో ఉన్న పొగాకు గోడౌన్ వెనుక మృతదేహం ఉన్నట్లు స్థానికులు, సచివాలయ ఉద్యోగుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. సుమారు 30 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి శరీరంపై నల్లని నైట్ ఫ్యాంట్ మాత్రమే ఉంది. మృతుని రెండు చేతులపై పచ్చబొట్లు ఉన్నాయి. కుడి చేతికి కాశీ దారం ఉండటంతో పాటు ఛాతీపై కవిత అని ఇంగ్లీషులో రాసి ఉంది. మృతదేహం ఉన్న తీరును బట్టి ఎక్కడో హత్య చేసి రోడ్డు పక్కనే ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో మృత దేహాన్ని పడవేసి ఉంటారని భావిస్తున్నారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీం సభ్యులు చేరుకుని వేలిముద్రలు సేకరించారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లేకుండా చేయడాన్ని బట్టి అనుమానాస్పద మృతిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ విభాగానికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె.వీరాస్వామి తెలిపారు.

వృద్ధుడిని బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నెహ్రూనగర్: స్కూటీపై వెళుతున్న వృద్ధుడిని బైకుతో ఢీకొట్టి తిరిగి అతని కుటుంబాన్ని బెదిరిస్తున్న వ్యక్తులను అరెస్టు చేయాలని జనంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి ఆనంద్‌కుమార్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద బాధితుడితో కలిసి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ నంబూరు అంబేడ్కర్ కాలనీకి చెందిన కర్రి దీనయ్య స్కూటీపై ఉన్న సమయంలో బైక్‌తో ఢీ కొట్టి పడేయడమే కాకుండా తిరిగి దీనయ్యపై దాడి చేశారని ఆరోపించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినప్పటికీ పోలీసులు నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధితుడికి న్యాయం చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.